## గూడూరు డివిజన్ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాఘవేంద్ర మీనా



గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త గూడూరు డివిజన్ సబ్ కలెక్టర్‌గా రాఘవేంద్ర మీనా బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లాలో ట్రైన్ ఏ కలెక్టర్‌గా పనిచేస్తున్న రాఘవేంద్ర అను ప్రభుత్వం గూడూరు సబ్ కలెక్టర్‌గా బదిలీ చేసింది. ఆర్డీవో కిరణ్ కుమార్ సబ్ కలెక్టర్లు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ నూతన సబ్ కలెక్టర్‌గా రాఘవేంద్ర మీనా బాధ్యతులు స్వీకరించారు. ఆర్డీవో కిరణ్ కుమార్ సబ్ కలెక్టర్‌కి బాధ్యతలు అప్పగించి శుభాకాంక్షలు తెలియజేశారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలోని కోట గ్రామానికి చెందిన రాఘవేంద్ర మీ 343 ర్యాంక్ అధికారి శ్రీకాకుళం జిల్లాలో ట్రైనింగ్ కలెక్టర్‌గా పని చేశామని మొదటి పోస్టింగ్‌గా గూడూరుకు రావడం జరిగిందని తెలిపారు.

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

హంసవాహనంపై

## విహరించిన విఘ్ననాధుడు



ఆదివారం రాత్రి హంసవాహనంపై ఊరేగుతున్న గణనాధుడు

# ఉట్టి గొడవ

### రాగిగుంట,పెరిందేశం యువకుల మధ్య ఘర్షణ
### పరస్పర దాడులు, దుకాణాలపై దాడి: బస్సు ధ్వంసం
### ఎస్ఐకు గాయాలు:ఎఎస్ఐపై అవినీతి ఆరోపణలు



రోడ్డుపై ధర్నా చేస్తున్న గ్రామస్థులు



పోలీసు పికెటింగ్, . గాయపడ్డ ఎస్ఐ

శ్రీకాళహస్తి/రూరల్/తొట్టంబేడు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త సత్యవేడు నియోజకవర్గంలోని రాగిగుంట,పెరిందేశంల యువకుల మధ్య చెలరేగిన చిన్నపాటి గొడవ చిలికి చిలికి గాలివానగా మారి చివరకు ఉద్రిక్తత పరిస్థితి చోటు చేసుకుంది.శనివారం రాత్రి ప్రారంభమైన గొడవలు ఆదివారం తారాస్థాయికి చేరుకుంది. శనివారం రాత్రి సద్దుమణిగిన గొడవలు ఆదివారం ఉదయం మళ్ళీ పెరిందేశంకు చెందిన ఓ వర్గం గ్రామం మీద పడి దుకాణాలు ధ్వంసం చేయటం విరుచుకుపడటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఆదివారం ఉదయం నుంచి రాగిగుంట గ్రామం రావణ కాష్టంలా మారింది.ఈ మార్గంలో వెళుతున్న శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోకు చెందిన ఆర్‌టిసిబస్సును ధ్వంసం చేసారు.ఈ మేరకు కండక్టర్ ఫిర్యాదు చేసారు. ఇక ఈ ఘర్షణల్లో ఎస్ఐ వెంకటేశ్‌కు కంటి వద్ద గాయమైంది. విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలో దిగారు.పోలీసు పికెటింగ్‌లు ఏర్పాటు చేసారు. ఆదివారం రాత్రి కూడా రాగిగుంట గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి చోటు చేసుకుంది.

### అసలేం జరిగింది! గొడవలకు కారణాలేమిటి?

కెవిబిపురం మండలం రాగిగుంట గ్రామానికి పెరిందేశం గ్రామానికి ఆది నుంచి పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే వివాదాలు శత్రుత్వాలు గతంలో కూడా చోటు చేసుకున్నాయి. అయితే రెండు రోజులుగా రగులుతున్న గ్రామాల్లో గొడవలకు కారణం రాజకీయం కాదు. పాత కక్షలూ కాదు.శనివారం వినాయక చవితి సందర్భంగా రాగిగుంట గ్రామంలో 'ఉట్టి ఉత్సవం' నిర్వహించుకుంటుండగా ఆ దారిన వెళుతున్న పెరిందేశంకు చెందిన యువకుడు వెళుతుండగా ఆతనిపై రంగునీళ్ళు పడినట్లు చెబుతున్నారు. అయితే ఆతను గ్రామస్తులతో వివాద పడ్డారు. ఇరువురు కొట్టుకున్నారు. సర్దుకున్నారు. గ్రామానికి వెళ్ళి ఆ యువకుడు సమాచారం ఇవ్వటంతో ఓ 20 మంది వచ్చి తలపడ్డారు. గ్రామానికి చెందిన కొందరు ఇద్దరిని సర్దుబాటు చేసారు.

### ఆదివారం ఉదయం నుంచి దాడులు: విధ్వంసాలు:

ఆదివారం ఉదయం నుంచి పెరిందేశం గ్రామానికి చెందిన వందలాది మంది ఒక్కసారిగా గ్రామం మీదకు దాడి చేసారు. దుకాణాలు ధ్వంసం చేయటం మొదలెట్టారు.ఈ దారిన వెళుతున్న శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోకు చెందిన బస్సు పై దాడి చేసారు. ఇక కొన్ని ఇళ్ళపై కూడా దాడి చేసినట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఈ మండలానికి ఎన్నికల తరువాత రెగ్యూలర్ ఎస్ఐ లేదు.దాంతో ఇన్‌చార్జి ఎస్ఐగా పిచ్చాటూరు ఎస్ఐ వెంకటేష్ విధులు నిర్వహిస్తున్నారు. ఘర్షణఫల విషయం అందుకున్న ఎఎస్ఐ లోకనాధం అందుబాటులో ఉన్న ఒకే కానిస్టేబుల్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంతో ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు.అయితే పెరిందేశం కు చెందిన వందలాది ముందు ఇద్దరు పోలీసులు ఏం చేయలేని నిస్సహాయ స్థితి. దాంతో రాగిగుంట గ్రామస్థులు పోలీసులపై అవినీతి ఆరోపణలతో రెచ్చిపోయారు.ఉదయం నుంచి రాగిగుంటలో ఏం జరుగుతుందో చుట్టుపక్కల గ్రామాలకు ఒకూడా అంతుపట్టని పరిస్థితి చోటు చేసుకుంది.

### కేసులు నమోదు!ఎస్ఐకు గాయాలు:

ఈ సంఘటనలకు సంబంధించి ఎఎస్‌పి రవిమనోహారాచ్చారి సారధ్యంలో ఇరువర్గాల మీద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అయితే ఇరువర్గాల ఘర్షణల మధ్య సర్దుబాటు చేయటానికి వచ్చిన ఎస్ఐ వెంకటేష్‌కు కంటి వద్ద రక్త గాయమైంది.సంఘటనల సమాచారం అందిన వెంటనే ఎపోలీసు బలగాలు గ్రామంలోకి ప్రవేశించారు. ఎఎస్‌పి, డివైయస్‌పి, సిఐలు, ఎస్ఐలు మెన్ రాగిగుంటకు చేరుకున్నారు.అయితే ఒరెండు వర్గాల మధ్య పోరుకు సంబంధించి 20మంది గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. అయితే గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడకుండా ముందు జాగ్రత చర్యలు తీసుకున్నారు. పికెటింగ్ ఏర్పాటు చేసారు.

కాణిపాకం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి గణనాధునికి హంస వాహనం సేవను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఆదివారం ఉదయం ధ్వజారోహణం కార్యక్రమం జరుగగా రాత్రి స్వామివారికి హంసవాహన సేవను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, అగరంపల్లె, కారకాంపల్లె, వడ్రాంపల్లె, తిరువణంపల్లె గ్రామాదుల శీర్‌కరుణీకర్ వంశస్థులు ఉభయదాతలుగా వ్యవహరించారు. వీరు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. అలాగే రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సమూర్తులను అలం కార మండపంలో వుంచి అలంకరించి వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ ప్రత్యేకపూజలతో ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. హంస వాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఏఈఓలు ఎస్వీ, కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.



ఆదివారం ఉదయం ధ్వజారోహణం


### శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం
వెంకటగిరి టౌన్, వెంకటగిరి మండలం, తిరిపతి జిల్లా ఫోన్: 7842108717

**సాల్డ్ టెండర్ ప్రకటన** తేది:08.09.2024

తిరుపతి జిల్లా, వెంకటగిరి టౌన్ & మండలంలో వెలసియున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానము **నందు జాతర 2024నకు ఏర్పాటు** గాను **తేది:11.9.2024**న **బుధవారం** మ॥గం॥ 4.00 లకు కార్యనిర్వహణాధికారి, దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు వారి సమక్షములో దేవస్థానము కార్యాలయము వద్ద సీల్డ్ టెండర్లు నిర్వహించబడును.

| వ. నెం. | టెండర్ వివరములు | ప్రథమ ధరావత్తు | సీల్డ్ టెండర్ తేది మరియు సమయం |
|---|---|---|---|
| 1 | ప్రింటింగ్ | రూ. 10,000/- | 11.09.2024 బుధవారం మ॥ 4:00 లకు |
| 2 | ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు | రూ. 10,000/- | |
| 3 | లెబర్ సప్లై చేయుటకు | రూ. 10,000/- | |

**షరతులు**

1) టెండర్లలో పాల్గొనువారు అయా ఐటమ్‌లకు ఎదురుగా కనపరికిన ప్రథమ ధరావత్తును **కార్యనిర్వహణాధికారి, శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానము, వెంకటగిరి,** పేరిట తీయబడిన డి.డి లేదా నగదు రూపములో మాత్రమే చెల్లించవలెను.(**చెక్కులు స్వీకరించబడును**).(2) నెం.1 నుండి 3 వరకు గల ఐటమ్‌లకు సీల్డ్ టెండరు వేయువారు దేవస్థాన కార్యాలయము నందు తేది:11.09.2024 మ॥ గం॥01:00ల రూ.500/-చెల్లించి షెడ్యూల్స్ పొంద వచ్చును. మిగిలిన వివరములు దేవస్థాన కార్యాలయము నందు అడిగి తెలుసుకొనవచ్చును.

సం/- కార్యనిర్వహణాధికారి








## వరసిద్ధివినాయకమహోత్సవ కమిటీ ర్యాలీ



తిరుపతి,సెప్టెంబర్ 8ప్రభాతవార్త: ఆధ్యాత్మికనగరం తిరుపతిలో అనేకచోట్ల ఏర్పాటుచేసిన వినాయకవిగ్రహాలను నిమజ్జనానికి నేటి నుండి సోమవారం(3వరోజు)తరలించే కమిటీలు ప్రశాంత వాతావరణంలో, భక్తితో సాగర్‌కు తీసుకురావాలని వరసిద్ధివినాయక మహోత్సవ కమిటీ కోరింది. కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు గుండాల గోపీనాధరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, భానుప్రకాశ్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, ఎస్వీఎం వెంకటేశ్, విజయకుమార్, చంద్ర. తదితరులు కలసి నగరంలోని విగ్రహాలను పరిశీలిస్తూ ర్యాలీ నిర్వహించారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పోటుగారి భాస్కర్



వెదురుకుప్పం,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పోటుగారి భాస్కర్ నియ మితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పోటుగారి భాస్కర్ వెదురుకుప్పం మండలం కాపుమొండివెంగనపల్లె పంచాయితీ బలిజమొండివెంగనపల్లె గ్రామం. మొదటి నుండి పోటుగారి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ కోసం గ్రామ స్థాయి నుండి కష్టపడి పనిచేస్తూ వెదురుకుప్పం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా, గంగాధర నెల్లూరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా,వెదురుకుప్పం మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా, చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా రెండు పర్యాయాలు, జిల్లా అధ్యక్షులుగా నియమితులైన్నారు.






# మట్టి గణపతి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ
– ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్



చిత్తూరురూరల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు మట్టిగణపతి విగ్రహాలను పూజించడమే శ్రేయస్కరమని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. కట్టమంచి చెరువు వద్ద విశ్వహిందూ పరిషత్ ప్రజలకు కాలుష్యంపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన తొలి మట్టి వినాయకుని విగ్రహ నిమజ్జనం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ వసంత్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే

చిత్తూరు నగరంలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన వినాయకుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ పాల్గొని పూజా కార్యక్రమాలను సాంప్రదాయంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. . ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆహ్వానం మేరకు చిత్తూరు ఎమ్మెల్యేతో మాజీ ఎమ్మెల్యే సికె బాబు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, డిప్యూటీ మేయర్ రాజేష్, మాజీ కార్పొరేటర్ వసంత్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాగా స్థానికులు ఎమ్మెల్యేకు పెద్దఎత్తున భాణాసంచా పేల్చి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.

# వాడవాడలా వినాయక చవితి ఉత్సవాలు

వెదురుకుప్పం,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :
మండలంలోని పలు కూడలిలో, గ్రామాల్లో పెద్ద స్థాయిలో వినాయక చవితి సందర్భంగా పెద్ద పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని వెదురుకుప్పం, చవగటుగుంట, పచ్చికాపల్లం, పాతగుంట, సిఆర్.కండిగ, పెరుమాళ్ళపల్లె, జక్కదొన, మొరవ, కొండకిందపల్లె, దేవళంపేట కూడలిలో ఎత్తైన విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. పెరుమాళ్ళపల్లెలో ఎంపిటిసి తోకల మురళి రెడ్డి, సర్పంచ్ బండి శశిఆనంద రెడ్డిల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

# వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి హేమసుందర్ రెడ్డి పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం

వెదురుకుప్పం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :
రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్ రెడ్డి తండ్రి దొరస్వామి రెడ్డి అనారోగ్యం విషయంతెలిసి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆదివారం ఆయన నివాసంకు చేరుకుని పరామర్శించారు. మండలంలోని గంటావారిపల్లె గ్రామంలో దొరస్వామి రెడ్డి నివాసంకు చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిని ప్రశ్నించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ బండి నాగరాణి, రాష్ట్ర వైసీపీ నాయకులు బట్టే సుబ్రమణ్యం, మండల వైసీపీ ఉపాధ్యక్షులు మరకాలకుప్పం రామయ్య, సర్పంచ్ గోవిందయ్య, కోఆప్షన్ సభ్యులు వెంకటేష్, నాయకులు నరేష్ రెడ్డి, మునిక్రిష్ణా రెడ్డి, గణపతి రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తవణంపల్లెలో ఘనంగా వినాయకచవితి వేడుకలు

తవణంపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:
వినాయకచవితి పండుగ పర్వదినాన్ని మండల ప్రజలు శనివారం అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మండలంలో గ్రామ గ్రామాన, వీధుల్లో విఘ్ననాయకుడైన గణనాధుని ప్రతిమలను ప్రతిష్టించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రీతిపాత్రమైన ఫల, పుష్పాలు, పత్రిలను, పిండి వంటలను నైవేద్యంగా సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. విఘ్ననాధుని కుల, మతాలకు అతీతంగా ప్రతి ఇంట్లోను ప్రతిష్టించి వినాయకచవితి పండుగను సంప్రదాయబద్దంగా నిర్వహించుకున్నారు. పలు ప్రాంతాలో వినాయక వ్రతాన్ని నిర్వహించారు.

### ఐరాలలో...

ఐరాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: వినాయకచవితి పండుగను శనివారం మండల ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా మండలంలోని వాడవాడలా వినాయకుని విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా వాడవాడలా, వీదివీదినా ఏర్పాటు చేసి మంగళ వాయిద్యాల నడుమ పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మండపాలను అలంకరించి స్వామివారికి పలు రకాల ఫల, పత్రాలను సమర్పించి పూజలు చేశారు.

# వైకాపా సీనియర్‌నేత మృతి.. జడ్పీచైర్మన్ నివాళులు

కుప్పంరూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త
మండలంలోని దాసేగానూరు సర్పంచ్ మురుగేష్ పినతండ్రి, సీనియర్ వైకాపా నేత పొన్నుస్వామి మృతి చెందారు. ఈయన గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పొన్నుస్వామి మరణవార్త తెలుసుకున్న జడ్పీచైర్మన్ శ్రీనివాసులు దాసేగానూరు గ్రామానికి చేరుకుని పొన్నుస్వామి మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు. కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మురుగేష్, వైకాపా సీనియర్ నేత ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ముందు వెళుతున్న లారీని వెనుక నుండి ఢీ కొన్న మరో లారీ
## అక్కడికక్కడే డ్రైవర్ మృతి

పాకాల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త
పాకాల మండలం నేంద్రగుంట వద్ద రోడ్డు ప్రమాదం. ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీకొన్న మరో లారీ చిత్తూరు నుండి తిరుపతి వైపు వెళ్తుతుండగా ఘటన. ఈ ప్రమాదంలో డ్రైవర్ భద్రాచలం నాగరాజు వయస్సు (26) అక్కడికక్కడే మృతి చెందాగా, ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ వాహనంలో ఇరుక్కుపోయారు. సంఘటన స్థలానికి చేరుకున్న నేషనల్ హైవే సిబ్బంది, పోలీసులు కలసి లారీ కేబిన్ నుంచి క్లీనర్‌ను క్రెన్ జెసిబి సహాయంతో క్లీనర్‌ను బయటకు తీసిన పోలీసులు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డ క్లీనర్‌ను నేషనల్ హైవే అంబులెన్స్ ద్వారా రుయా ఆసుపత్రిని చికిత్స నిమిత్తం తరలించారు. పాకాల పోలీసులు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు కుప్పంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక - కడ పిడి వికాస్ మర్మత్

కుప్పం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త
కుప్పం నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం సోమవారం కుప్పం మండల కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పిజిఆర్ఎస్) నిర్వహిస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 1 గంట దాకా ప్రజలనుంచి వినతిపత్రాలు సీ ్వకరించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వి.కోటలో విగ్రహాల నిమజ్జనంకు పటిష్ట ఏర్పాట్లు - జిల్లా ఎస్పీ

వి.కోట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త
వి.కోట మండలంలో వినాయక విగ్రహాల నిమజ్జనంకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పేర్కొన్నారు. ఆదివారం ఎస్పీ వి.కోట మండలంలో పర్యటించారు. సోమవారం నాడు నిర్వహించే నిమజ్జ్గన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా దాదాపు రెండు వందల మంది పోలీసులతో భ ద్రత చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వినాయక విగ్రహ మండపాలు పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనం నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం నిమజ్జనం చేసే చెరువును పరిశీలించారు. కార్యక్రమంలో సిఐ సోమశేఖర్‌రెడ్డి, ఎస్సై బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను ఆకర్షిస్తున్న సైకిల్ వినాయకుడు



కుప్పం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త
కుప్పం పట్టణం ఎంఎఫ్‌సి జూనియర్ కాలేజ్ ఆవరణలో కొత్తపేటకు చెందిన తెలుగుయువత నాయకులు విఘ్నేష్ బృందం ఏర్పాటుచేసిన సైకిల్ వినాయకుడి విగ్రహం ప్రజలను ఆకర్షిస్తోంది. వినాయకసా ్వమి సైకిల్ తొక్కుతూ విక్టరీ సింబల్ చూపుతుండడంతో పాటు సైకిల్ మధ్యలో తెలుగుదేశం పార్టీ చిహ్నాంను ఏర్పాటుచేశారు. దీంతో స్థానిక తెదేపా నేతలు ఈ మండపం వద్దకు చేరుకుని స్వామివారి విగ్రహానికి విశేష పూజలు జరిపారు.

# ఘనంగా వినాయక విగ్రహం నిమజ్జనం

శాంతిపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త
శాంతిపురంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ వినాయక విగ్రహాన్ని ఆదివారం రాత్రి ఘనంగా నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా యువత పెద్ద ఎత్తున నృత్యాలు చేస్తూ నిమజ్జనంలో పాల్గొన్నారు. అంతకుముందు స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని వేలం వేయగా ఎనిమిది కిలోల లడ్డూను పోతినేని ఫ్యామిలీ వారు అరవై వేల రూపాయలకు దక్కించుకున్నారు.

# మిన్నంటిన గణపయ్య ఉత్సవ సంబరాలు

చౌడేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



నడివీధి గంగమ్మ, నేతాజీనగర్, నాయుడుక్వార్టర్స్, రామస్వామి మందిరం, బజారువీధి, టీచర్స్ కాలనీ, గాంధీవీధి, గోసలకురపల్లి, బత్తలాపురం రోడ్డు, తదితర ప్రాంతాల్లో యువత వివిధ రూపాలతో వున్న వినాయకుని విగ్రహాలను పోటీలు పడిమరీ నెలకొల్పారు. ఆయా విగ్రహాల వద్ద సాంస్కృతిక, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శెట్టిపేటలోని మోక్షగణపతి ఆలయంలో మాదిరాజు లక్ష్మణ(పతి)రాజు ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి.

# చిత్తూరు డివిజన్
చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

# కాణిపాకం ఆలయానికి టాటాయోధ వ్యాను విరాళం

కాణిపాకం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంకు స్వామివారి భక్తులు శనివారం సుమారు 12 లక్షలు రూపాయలు విలువగల టాటాయోధ నూతన వ్యానును విరాళంగా అందజేశారు. పలమనేరుకు చెందిన స్వామివారి భక్తులు రవీంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, జైల్‌సింగ్ వారి మిత్ర బృందం నిత్యాన్నదాన పథకం అవసరాల నిమిత్తం సుమారు 12 లక్షలు రూపాయలు విలువగల టాటాయోధ వ్యానుతో పాటు సుమారు రెండున్నర టన్నుల కూరగాయలను విరాళంగా అందజేశారు. ఈవ్యాను తాళాలను పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ పెట్టెం గురుప్రసాద్‌లకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, అన్నదానం ఏఈఓ ధనుంజయ, మండల టీడీపీ అధ్యక్షుడు గిరిధర్‌బాబు, మాజీసర్పంచ్ మధుసూధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

కాణిపాకం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:
కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు శనివారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు బంగారుపాళ్యం మండలం క్రొ వెంకటాపురంకు చెందిన ఆర్.మోహన్‌నాయుడు అనే భక్తుడు నిత్యాన్నదానంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ పెట్టెం గురుప్రసాద్‌కు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గిరిధర్‌బాబు, స్థానిక ఎంపీటీసీ సుధీర్‌లతో పాటు దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకచవితి వేడుకలు



పాలసముద్రం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: గణపతి నవరాత్రులు పురస్కరించుకుని పాలసముద్రం మండలంలో వినాయకచవితి వేడుకలను శనివారం ఘనంగా ప్రారంభించారు. మండపాలను అలంకరించి ఉత్స వ కమిటీ సభ్యులు గణనాధుడిని ప్రతిష్టించారు. పలు మండపాల్లో భక్తులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు గణనాధుడికి పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందారు. మండలంలో ఎక్కడ చూసిన గణనాధుడి మండపాలతో కళకళలాడుతున్నాయి. వనదుర్గాపురం వాడలో ఏర్పాటు చేసిన మండపాల్లో వివిధ ప్రత్యేక ఆకృతుల్లో వున్న గణనాధుడి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

# పాండిచ్చేరి నిట్‌కు ఎంపికైన సదుం విద్యార్థి

సదుం,సెప్టెంబరు 8 ప్రభాతవార్త



సదుం మండలానికి చెందిన ఒక విద్యార్థి పాండిచ్చేరిలో నిట్ కళాశాలకు ఎంపికైనారు. బూరగమంద పంచాయతీ పచ్చారుమాకులపల్లెకు చెందిన మల్లికార్జున,స్వర్ణలత దంపతుల కుమారుడు పి.హర్షవర్ధన్ ఇటీవల జేఈఈ ఎంట్రన్స్ రాసాడు. ఫలితాలలో అతను ఆల్ ఇండియా ఓబీసీ కేటగిరీలో 31000 ర్యాంకును సాధించాడు. దీనితో అతనికి పాండిచ్చేరిలోని నిట్‌లో(పుదుచ్చేరి టెక్నలాజికల్ యూనివర్సిటీ)లో సీటు వచ్చింది. కంప్యూటర్ సైన్సులో బీటెక్‌లో చేరాడు. హర్షవర్ధన్ కుటుంబం పూర్తి గా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తోంది. ఈక్రమంలో అతను కష్టపడి పరీక్ష రాసి సీటు సంపాదించుకున్నాడు. విద్యార్థి హర్షవర్ధన్ కుమారుడు పి.మల్లికార్జున ప్రస్తుతం బూరగమంద ఎంపీటీసీ సభ్యుడిగా పని చేస్తున్నారు. హర్షవర్ధన్ నిట్‌కు ఎంపిక కావడం పట్ల మండలంలోని పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

# సదుంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

సదుం సెప్టెంబరు7ప్రభాతవార్త
సదుం మండలంలో శనివారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గ్రామాలలోని వీదులలో వినాయక మండపాలు నిర్మించారు. చలువ పందిళ్లు వేశారు. పచ్చటి తోరణాలు కట్టి వినాయక విగ్రహాలను ఆవిష్కరించారు. ఈసందర్బంగా విగ్రహాలకు వివిధ రకాలైన పూలతో పండ్లతో

# గూడూరు డివిజన్
గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

# ప్రగతి సేవా సంస్థ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



ప్రగతి సేవా సంస్థ గూడూరు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీ చైతన్య స్కూలు ఆడిటోరియం నందు ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాదానం చేసే ఉపాధ్యాయులను సన్మానించుకునేందుకు గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులును అభినందించారు. అనంతరం ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సన్మానం కార్యక్రమం కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి ధనుంజయ రెడ్డి, ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు గ్రీన్ వ్యాలీ కరస్పాండెంట్ కెఆర్ రెడ్డి, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, స్వర్ణాంధ్ర భారతీయ కరస్పాండెంట్ కోటేశ్వర్ నాయుడు, శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి, జీవీఎస్ స్కూల్ కరస్పాండెంట్ పవన్ కుమార్, పిడి కరిముల్లా, ప్రజేంద్ర రెడ్డి, మదనూరు సురేష్ రెడ్డి, కెఆర్ఎం నాగరాజు, శీను, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వరదబాధితుల సహాయార్థం ఎమ్మెల్యేకు చెక్కులు అందజేసిన దాతలు

గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త
విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కు సిఎంఆర్ఎఫ్ నిధికి చిల్లకూరు మండలం నాయకులు రాజశేఖర్ రెడ్డి, సతీష్ రెడ్డి తదితరులు లక్ష రూపాయిలు, చిట్టమూరు మండల నాయకులు అందరూ కలిసి మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో లక్ష రూపాయల చెక్కును, గూడూరు మండలం పగడాలపల్లి నాయకులు నంబూరు వెంకటేశ్వర్లు నాయుడు, సర్పంచ్ పిట్టి వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు 50,000 రూపాయలను, చిల్లకూరు మండలం సీనియర్ నాయకులు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు సన్నారెడ్డి వెంకటరమణ రెడ్డి 55000 వేల రూపాయిల చెక్కును, గూడూరు పట్టణం 3వ, 4వ వార్డుకి చెందిన నాయకులు గురవయ్య నాయుడు, చంద్రమౌళి, శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, మోహన్, రమేష్ నాయుడు, యసదని భాషా, వార్డు నాయకులు లక్ష 10 వేల రూపాయిలు, బలిజ సంఘం అధ్యక్షులు చదలవాడ హరిబాబు ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ నిధిని బలిజ సంఘం నాయకులు అందరూ కలిసి 2 లక్షల రూపాయిలు చెక్కులను శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ చేతికి అందించారు. నాయకులు సునీల్ రెడ్డి, కృష్ణా రెడ్డి, శివారెడ్డి, రషీద్, చెంచురామాచారి, దేవుడు, పోలయ్య, మణి, ఎన్ఆర్ఐ సభ్యులు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# భారీ సంఖ్యలో సముద్రంలోకి వినాయక విగ్రహాల నిమజ్జన

వాకాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



వినాయక చవితి పండుగను పురస్కరించుకొని తూపిలిపాలెం సముద్రం తీరాన పోలీసులు, రెవెన్యూ బందోబస్తు మధ్య ఆదివారం భక్తుల భారీ సంఖ్యలో వినాయక విగ్రహాలు నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. తూపిలిపాలెం బంగాళాఖాతం సముద్రం తీరాన వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ భాష ఆధ్వర్యంలో ఎస్ఐ నాగబాబు, కోట ఎస్ఐ పవన్ కుమార్, వాకాడు సర్కిల్ పరిధిలోని పోలీసులు బందోబస్తు పక్కాగా ఏర్పాటు చేశారు. మొదటి రోజు గ్రామాల నుండి ఇప్పటివరకు 100కి పైగా వినాయక విగ్రహాలు సముద్రంలో నిమజ్జనం కార్యక్రమం జరిగిందని ఎస్ఐ నాగబాబు తెలిపారు.

# శ్రీనివాససత్రంలో నిమజ్జనం 6 గంటల వరకే

కోట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త
వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని కోట మండలం కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని శ్రీనివాససత్రం వద్ద సముద్రంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే వారు రోజూ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకే చేయాల్సి ఉంటుందని తహశీల్దార్ జయజయరావు తెలిపారు. ఆయన ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ శ్రీనివాసస్రతంలోని సముద్రం ఒడ్డున విద్యుత్ సరపరా లేని కారణంగా సాయంత్రం 6 గంటల లోపే నిమజ్జనం చేయాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వరద బాధితులకు జలీల్ ఆహ్మద్ రూ 25 వేలు విరాళం

కోట,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



వరదలకు నిరాశ్రయులైన వారిని ఆదుకునేందుకు ముందుకు రావాలంటూ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపునకు స్పందన వెల్లువెత్తుతోంది. సీఎం సహాయనిధికి ఉదారంగా విరాళాలు అందజేస్తున్నారు. గూడూరు శాసన సభ్యులు డాక్టర్, పాశం సునిల్ కుమార్ ఆదేశాలతో తెలుగు దేశం పార్టీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు, షెక్.జలీల్ ఆహ్మద్ తన వంతు రూ 25 వేలు చెక్కును కోట మండల తెదేపా అధ్యక్షులు మద్దాలి స్వరోత్తమ్‌రెడ్డికి అంద చేశారు. ఈ సందర్భంగా జలీల్ ఆహ్మద్ మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో 74ఏళ్ల వయస్సులోనూ సిఎం చంద్రబాబు పర్యటించి వారికి అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీస్తున్నారని పేర్కొన్నారు. కోట మండలం నుంచి తొలిసారిగా మైనారిటి నాయకుడు జలీల్ ఆహ్మద్ ఆర్థిక సాయం అందించేందుకు ముందుకొచ్చారు.

# వాడ వాడలా గణపతికి పూజలు

కోట,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



వినాయకుని పండగను పురస్కరించుకుని కోట మండలంలో శనివారం గ్రామ గ్రామని వినాయకుడు విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యానగర్‌లోని గణపతి ప్రాంగణంలో భారీ విగ్రహాని నెలకొల్పారు. గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకుడు నెల్లూరు మోహన్ రెడ్డి మాట్లాడుతూ మన సంప్రదాయాలను మరిచి పోకుండా భావితరాలైన చిన్నారులు,యువతి,యువకులను భాగస్వాములను చేయడం అభినందనీయమన్నారు. అపార్ట్‌మెంట్లు, మైదానాల్లో, చిన్న మద్య తేడాలు లేకుండా ఎవరి స్థాయిలో వారు విగ్రహాలను ఏర్పాట్లు చేసుకున్నారు. అన్నదానం, ప్రసాదం, సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గూడలి, విద్యానగర్, కోట, జరుగుమల్లి దొరువుకట్ట,తిమ్మానాయుడపాళెం, అల్లంపాడు,కొత్తపాళెం, కర్లపూడి, సిద్దవరం,తిన్నేలపూడి, కేశవరం, రాఘవాపురం, మద్దాలి, కేశరవరం, ఊనుగుంటపాళెం, చిట్టేడు,చంద్రశేఖపురం, తదితర గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వంచారు.

# కాసింగాడుకుప్పం ఉపాధ్యాయునికి అవార్డు

తడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



తడ మండలం కాసింగాడుకుప్పం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రఘురామయ్య మరోసారి ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఆయన ఇంతకుముందు కూడా పలు అవార్డులు స్వీకరించి ఉన్నారు. తిరుపతిలోని వే ఫౌండేషన్ వారిచే ఈసారి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై ఈ అవార్డును స్వీకరించారు. ఫౌండేషన్‌కు చెందిన మధుసూదన్, హనుమంతరావు చేతుల మీదుగా రఘురామయ్యకు ఈ సత్కారం లభించింది. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులు మీదుగా కూడా అవార్డు స్వీకరించినట్లు రఘురామయ్య తెలిపారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు



బాలాయపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త
మండలంలో వినాయక చవితి సందర్భంగా వాడవాడల పోటాపోటీగా మట్టితో తయారు చేసిన గణనాథుని భారీ విగ్రహాలను ప్రత్యేక పందిళ్లలో కొలువుదీర్చి విశేష పూజలు నిర్వహించారు. మూషిక, హంస, నెమలి, అంబారి వంటి ప్రత్యేక వాహనాలపై స్వామి వారి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి విగ్రహాలు చూసేందుకు చిన్నారులు, యువత ఆసక్తి కనబరిచారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి విశేష హారతులు ఇచ్చారు. బాలాయపల్లి మండలంలో గ్రామాలలోని గృహాలలో పసుపు, మట్టితో చేసిన గణనాధుని ప్రతిమలను భక్తులు పూజించారు. 21 రకాల ఆకుల పత్రితో, పూలతో అలంకరించారు. కుడుములు, ఉండ్రులు, చెరుకు నైవేద్యంగా సమర్పించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# తీరప్రాంతాల అభివృద్ధి ఎంపీ కృషి అభినందనీయం
## - వైసీపీ నేత దువ్వూరు వెంకటరమణారెడ్డి

కోట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త
తీరప్రాంతాల అభివృద్ధికి తిరుపతి ఎంపీ గురుమూర్తి ఎనలేని కృషి చేస్తున్నారని కోట మండలం పుచ్చలపల్లి జలసంఘం మాజీ అధ్యక్షుడు దువ్వూరు వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన కోటలో విలేఖరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు తీరప్రాంతాల్లో రోడ్లు, మంచినీటి వసతి, ఇతర మౌలిక సదుపాయాలు లేక 80 వేలమంది ప్రజలు అవస్థలు పడుతున్నారని చెప్పారు. అటవీశాఖ, పర్యావరణ శాఖ అనుమతులు లేక రోడ్లు మంజూరు కాలేదన్నారు. ఎంపీ గురుమూర్తి అటు సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్‌ను అనుసరించి పార్లమెంటుతో తన వాణిని వినిపించి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. పులికాట్ ప్రాంత పరిధిలో 400 కిలోమీటర్లు విస్తరించి ఉందన్నారు. బర్డ్ అండ్ శాంక్చరీ ఏర్పాటైన తర్వాత సదరు గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ లేదన్నారు. అయితే ఎంపీ గురుమూర్తి రోడ్లు మంజూరుకు, పులికాట్ ముఖద్వారం పూడిరాయిదొరువు వద్ద పూడిక తీయాలని, సాగరమాల కింద చర్యలు చేపట్టాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. పులికాట్ ఎకొ టూరిజం ప్రణాళికలు రూపొందించాలన్న ఎంపీ గురుమూర్తి ఆలోచన సాహసోపేత నిర్ణయమని అభినందించారు. గతంలో పనిచేసిన ఎంపీలు ఎవరూ ఇలాంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోలేదని చెప్పారు. మిగతా ఎంపీలకు ఎంపీ గురుమూర్తి ఆదర్శంగా నిలిచి మత్స్యకార కుటుంబాల్లో నూతన ఉత్సాహాన్ని నింపారని తెలిపారు.

# పేదలకు వస్త్రదానం చేసిన విశ్రాంత ఉద్యోగులు

వెంకటగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త
రాజవీధిలోని పెన్షనర్స్ అసోషియన్ కార్యాలయం నందు విశ్వోదయ కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు జెవి నరసింహారావు 96వ జన్మదిన కార్యక్రమం సందర్భంగా పేదలకు విశ్రాంతి ఉద్యోగులు దుస్తులను పింపిణీ చేశారు. జెవిఎన్ ఫౌండేషన్ నిర్వహణలో జరిగింది. నరసింహారావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేవియన్ ఫౌండేషన్ స్థాపక అధ్యక్షులు లక్కమనేని మురళికృష్ణ, విశ్రాంత ఉద్యోగులు సి రాధాకృష్ణ, సెట్టి పల్లి కాంతారావు, ప్రతాప్ శెట్టి, పి. రాధాకృష్ణ, సుంకర రవికుమార్, సిరసన గండ్ల గంగాప్రసాద్ సతీమణి జూపల్లి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. పేదలకు వస్త్రదానం చేసారు.

# వేనాడు గంధోత్సవానికి భారీ బందోబస్తు

తడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



చారిత్రక ప్రసిద్ధి చెందిన తడ మండలం వేనాడుదీవిలోని అల్లాతాత దర్గా గంధోత్సవం సందర్భంగా ఈ సారి భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 10న ఈ ఉత్సవం జరగనుంది. ఉత్సవానికి ముందు రోజు, మరు నాడు కూడా బందోబస్తు కొనసాగనుంది. నాయుడుపేట డిఎస్పీ ఆధ్వర్యంలో ముగ్గురు సిఐలు, 8 మంది ఎస్ఐలు, వందమంది పోలీసు బలగాలతో దర్గా గంధోత్సవ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గ్రామస్థులు కూడా ఉత్సాహంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ నిషాన్ (జెండా స్థాపన) పూర్తి చేసి ఏర్పాట్లు మొదలుపెట్టారు.

# గంజాయి స్మగ్లర్ అరెస్టు
## మూడు కిలోల గంజాయి స్వాధీనం

వెంకటగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న గోపినాథ్, నరసింహ రాజును అరెస్ట్ చేసి మూడు కిలోలు గంజాయి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు సిఐ ఏ. వెంకటరమణ తెలిపారు. వెంకటగిరి రైల్వే స్టేషన్ వద్ద నరసింహ రాజు గంజాయి తరలించేందుకు సిద్ధంగా ఉండగా అతన్నే పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని ఒరిస్సాలో నరసింహరాజు కొనుగోలు చేసి అమ్ముకునేందుకు వెంకటగిరి రైల్వే స్టేషన్ వద్దకు వచ్చి అక్కడి నుండి బస్టాండుకు ఆటోలో ఎక్కేందుకు సిద్ధంగా ఉండగా పట్టుకున్నామని తెలిపారు. వెంకటగిరి బస్టాండ్ నుండి తిరుపతికి వెళ్లేందుకు అతను ప్రయత్నించినట్లు తెలిపారు. గంజాయి స్మగ్లింగ్ చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు డిఎస్పి రమణ కుమార్ పరివేక్షణలో నిఘా పెట్టినట్లు తెలిపారు. సమావేశంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కాలూరు క్రాస్ వద్ద ప్రభుత్వ భూమి చదును



**తిరుపతిరూరల్, సెప్టెంబర్08 ప్రభాతవార్త:** తిరుపతిరూరల్ కాలూరు క్రాస్ వద్ద కోట్ల రుపాయాల ఖరీదు చేసే ప్రభుత్వ భూమిని జెసిబి సాయం తో చదును చేసారు. గుడి పేరుతో కొందరు ఆక్రమణ చేస్తున్నారని స్థానికు లు ఆరోపిస్తున్నారు. కోట్లాది రుపాయాలు ఖరీదు చేసే ప్రభుత్వని కాపాడా లని స్థానికులు కోరుతున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి, ప్రభుత్వ ఆక్రమణకు గురికాకుండా చూడాలంటున్నారు. తిరుపతిరూరల్ మండలం సి.మల్లవరం గ్రామ పంచా యతీ పరిధిలోని కాలూరులో సర్వేనెంబర్ 69లో 2.6ఎకరాలు ప్రభుత్వ భూమి కలదు. ఈ భూమి తిరుపతి-చంద్రగిరి ప్రధాన మార్గానికి సమీపంలో ఉంది. ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలను జెసిబితో తొలగించారు. ఎందుకు ప్రభుత్వ భూమి చదును చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తే మేము రేణుక ఎల్లమ్మ ఆలయం ఉండేదని, అందుకే చదును పెడుతున్నామని చెబుతున్నారు. దేవుని పేరు చెప్పి ప్రభుత్వ భూమిని కాజేస్తారో అని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికే ప్రభుత్వ భూమి కొంత ఆక్రమణకు గురైందని, మిగతా భూమినైన రెవెన్యూ అధికారులు పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

## తుమ్మలగుంటలో 27 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలు

**తిరుపతిరూరల్, సెప్టెంబర్08 ప్రభాతవార్త:** తుమ్మలగుంటలో శ్రీప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త దొడ్ల కరుణాకర్‌రెడ్డి తెలిపారు. గత 27 సంవత్సరాలు వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తూ, పిల్లలు, పెద్దలలో భక్తి భావాలను పెంపొందిస్తున్నట్లు తెలిపారు. హిందువులకు తొలి పండగైన వినాయక చవితిని ప్రజలందరూ భక్తిశ్రద్దలతో జరుపుకోవడం అనవాయితీ అని తెలిపారు. ప్రజలు ఏ పని తలపెట్టిన ముందుగా వినాయకుణి పూజిస్తారని, చేసే పనిలో ఎలాంటి ఆటంకం కలగరాదని పూజిస్తారని తెలిపారు. వినాయక ఉత్సవాలలో భాగంగా సోమవారం మధ్యాహ్నం అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు.

## వేడుకగా వినాయకచవితి అభిషేకం



**తిరువతి, సెప్టెంబర్ 8ప్రభాతవార్త:** వినాయకసాగర్‌లోని వరసిద్దివినాయకస్వామికి వరసిద్దివినాయక మహోత్సవ కమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించింది. వినాయచకవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మహోత్సవ కమిటీ సభ్యులు గుండాల గోపీనా థరెడ్డి, కొండే చెంగారెడ్డి, చంద్రబాబునాయుడు, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, వాసు, ఫణిభూషణ్‌రెడ్డి, డిపి ఆనంద్, మురళి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు స్వామివారికి పాలు,తేనె,పెరుగు, చందనం, కొబ్బరిజలంతో అభిషేకించారు. అనంతరం స్వామివారిని ఆలయ అర్చకుడు సురేష్‌స్వామి సుగంధపరిమళ పుష్పాలతో అలంకరించారు. కుడుమలు, వడలు, పాయసం,ప్రసాదం సమర్పించారు. భక్తులకు వితరణ చేశారు.

## శ్రీవరసిద్ధ వినాయక స్వామి వారికి "పులివర్తి నాని సారె"

**చంద్రగిరి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** అగరాల గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి శనివారం ఎంఎల్ఏ పులివర్తి నాని సారెను సమర్పించారు. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని ఐతేపల్లికి చెందిన టిడిపి నాయకులు, పారిశ్రామిక వేత్త, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఏ.వి.రమణమూర్తి, ఎంపిటిసి ఏ.సి.శేఖర్, ఆలయ ఛైర్మన్ జయచంద్రారెడ్డి (జెసిఆర్) ఆహ్వానం మేరకు ఎంఎల్ఏ స్వామి వారికి సారెను సమర్పించి మ్రొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా జెసిఆర్ నివాసం నుండి బ్యాండు భాజాల నడుమ ఎంఎల్ఏ సారెను మోసుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ఆలయంలోని తీసుకెళ్ళి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఐతేపల్లిలోని ఏ.వి.రమణమూర్తి నివాసానికి చేరుకుని తేనీరు స్వీకరించి బయలుదేరి వెళ్ళారు.సింగు సుధ దొరస్వామి నాయుడు, శానంబట్ల సురేష్ రెడ్డి, ఏజి పల్లిబాల,గౌస్‌భాషా, చంద్రబాబు, యల్లప్పరెడ్డి, లోకాద్రి నాయుడు, శివారెడ్డి, ఉస్మాన్, క్రాంతి, లతీష్, మన్సూర్, పాల్గొన్నారు.

## పట్టీల కోసం పోటెత్తిన పల్లె జనం



**చంద్రగిరి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** పట్టీల కోసం పోటెత్తిన పల్లె జనంతో గంగుడుపల్లి కిటకిటలాడింది. గంగుడుపల్లి గ్రామంలో ఆదివారం పశువుల పండుగను గ్రామీణ యువత అంబరాన్నంటేలా ఉత్సహంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పాడి రైతు ఎద్దుకు కట్టిన పట్టీని ఒడిసి పట్టుకోవడం కోసం పోటెత్తిన పౌరుషంతో యువత పోరాటమే చేసింది. జల్లికట్టు సంబరాలకు వందలాది పాడి ఆవులను, ఎద్దులను ముస్తాబు చేశారు. జల్లికట్టు సంబరాలలో తమ పౌరుషాన్ని ధీటుగా ప్రదర్శిం చేందుకు యు వత సైతం రెట్టించిన ఉత్సాహంతో పోటెత్తిన పోట్లగిత్త_లను నిలువరించి పట్టీని సొంతం చేసుకునేందుకే బరితెగించి యుద్ధమే చేశారు. ఈ సాహస కృత్యంలో పలువురు పల్లీలుకొట్టి గాయాలపాలయ్యారు.

## ఎంఎల్ఏపై అసత్య ఆరోపణలకు మూల్యం చెల్లించక తప్పదు..!



**రామచంద్రాపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** ఎంఎల్ఏ పులివర్తి నానిపై అసత్య ఆరోపణలకు మూల్యం చెల్లించక తప్పదని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఎంఎల్ఏపై తప్పుడు అవినీతి ఆరోపణలు చేసిన వాట్సప్ గ్రూపుల అడ్మిన్‌లపై ఆదివారం ఆర్‌సి పురం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఎహెచ్‌ఓకు ఫిర్యాదు చేశారు. తిరుపతి రూరల్ మండలంలో పంచాయతీ కార్యదర్శుల బదిలీలపై ఎంఎల్ఏ నాని ముడుపులు తీసుకున్నట్లు సాక్షి దిన పత్రికలో ప్రచురించడం ఏమిటని ప్రశ్నించారు. ఆదారాలు లేని ఆరోపణలు చేస్తే టిడిపి కార్యకర్తలు సహించరని హెచ్చరించారు. ఎంఎల్ఏపై అసత్య ప్రచారాలు చేయించిన వైసిపి నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చినబాబు, జనార్ధన్ చౌదరి, కోరా హరిప్రసాద్, మనురామిరెడ్డి, ధనంజయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ది వినాయక స్వామి సేవలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



**రేణిగుంట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** రేణిగుంట రైల్వేస్టేషన్ వద్ద శ్రీ వరసిద్ధి వినాయక నిమజ్జన కమి టీ శ్రీ వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామి సేవలో పలువురు ప్రము ఖులుపాల్గొన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి టీడీపీ నేతలు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, మునిచంద్రారెడ్డి, మహబూబ్ బాషా, మునీర్ జీకే, డి.పుష్పనాథం, కొరియర్ రవి, అప్రోజ్, నెల్లూరు సుబ్రహ్మణ్యం తదితరులతో కలసి వినాయక స్వామిని దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రముఖ సినీ నిర్మాత ఎన్‌వీ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే మోహన్, టీటీడీ మాజీ డిప్యూటీ ఎగిజ్క్యూటివ్ ఆఫీసర్ చిన్నంగారి రమణ, బీజేపీ నాయకులు తిరుపతి మాజీ ఎంపీ వరప్రసాద్ తదితరులు స్వామిని దర్శించుకున్నారు. ఆదివారం నిర్వాహకులు పుర ప్రముఖులు ధర్మరాజులు, గోపాలకృష్ణ(శీను), రమణ, పీఆర్ తదితరులు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం స్వామివారిని దర్శించుకున్నారు. టీడీపీ నేత దొడ్డారెడ్డి సుబ్బారెడ్డి(పెద్దబ్బ) స్వామిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. జీఎం వీధిలో అభయ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు, అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్, సభ్యులు సుబ్బు, దినేష్, సుమన్, పవన్ తదితరులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీ కట్ట పుట్టాలమ్మ జాతరకు అందరూ సహకరించండి



**రేణిగుంట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** రేణిగుంట మండలం కరకంబాడిలో కొలువుతీరిన మహా మహిమాన్వితురాలు ఈ కట్ట పుట్టాలమ్మ జాతరను జయప్రదం చేయాలని కె.వి.చలం విజ్ఞప్తి చేశారు. శ్రీ కట్ట పుట్టాలమ్మ దేవస్థానం వద్ద శుక్రవారంసాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో కె.వి.చలం మాట్లాడుతూ ప్రతి ఏడాది సెప్టెంబరులో జాతర జరుగుతుందన్నారు. అమ్మవారి జాతర చాటింపు జరిగిందన్నారు. 10వ తేదీ అమ్మవారికి పొంగళ్లు, 11న అమ్మ వారి ఊరేగింపుజరగడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. గ్రామస్తులంతా కలసి అమ్మవారిజాతర జరిపిస్తున్నామన్నారు.సమావేశంలోరాజేంద్ర,బాబు,మోహన్,హరికృష్ణ,శ్రీనివాసులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గురువులే ప్రత్యక్ష దైవాలు - మధుసూదన్



**రేణిగుంట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** సృష్టిలో గురువులను మించిన ప్రత్యక్ష దైవాలు లేరని తిరుపతి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ మధుసూదన్ అన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని తిరు పతి యూత్ హాస్టల్‌లో శనివారం వే ఫౌండేషన్ పైడి అంకయ్య ఆధ్వ ర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిఒంచారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సీఐ మధుసూదన్ మాట్లాడుతూ గురువును మించిన దైవం సృష్టిలో లేరన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బీజం నాటి పెంచి పోషించే గొప్ప దైవంగా గురువును అభివర్ణించారు. మనం ఆరాదించే దేవతలంతా గురువుకు శిష్యులేనన్నారు.అంతటి గురు వును ఆరాధించడం దేవుని పూజించడమేనన్నారు. గురువులు విద్యను వృత్తిగా కాకుండా బాధ్యతగా తీసుకుని పిల్లలను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని అనంతరంపలువురు గురువులను సన్మానించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య గాన వినోద కార్యక్ర మాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో తిరుపతి పట్టణ అభివృద్ధి కార్యదర్శి వెంకట నారాయణ, బీజేపీ నాయకులు నవీన్‌కుమార్‌రెడ్డి,ఆర్‌జేయూటీ అధ్యక్షుడు గోపాల్ తదితర ప్రముఖులు పాల్గ్గొన్నారు.

## వాడవాడలా వినాయక సంబరాలు

**పిచ్చాటూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి వాడ వీధిలో శనివారం వినాయక చవితిని పురస్కరించుకుని వినాయకుని విగ్రహాలు ప్రతిష్టించి వేద పండితులచే శాస్త్రోక్తంగా వినాయక స్తోత్రాన్ని పఠింపచేసి స్వామివారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరంరాత్రి పురవీధుల్లో వినాయక విగ్రహాలను మంగళవాయిద్యాల నడుమ ఊరేగించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలను యువకులు ఏర్పాటు చేసి సంబరాలు చేసుకుంటున్నారు.

## అందరూ సహకరించండి: ఏర్పేడు సిఐ జయచంద్ర

**ఏర్పేడు, సెప్టంబరు8, ప్రభాతవార్త,** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఏర్పేడు సిఐ ఎస్ జయచంద్ర కోరారు. ఏర్పేడులో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన ఈసమావేశంలో మాట్లాడుతూ మండలంలో ఐఐటి ఐజర్ వంటి కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఉండడంతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయం, ప్రసిద్ధి గాంచిన గుడిమల్లం పరశురామేశ్వరస్వామి ఆలయం ఉండటం మండలానికి గర్వకారణం అని అన్నారు. యువత గంజాయి,మద్యం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. బయట ప్రాంతాల నుంచి గంజాయి తెచ్చుకుని యువత ఎడు అలవాట్లకు బానిస అవుతున్నట్లు తెలుస్తుందన్నారు. గంజాయిపై ప్రత్యేక దృష్టి సారించి నివార చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## దళిత సంఘాలు ర్యాలీ



**పిచ్చాటూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** సత్యవేడులో లైంగిక వేధింపుల ఆరోపనలు ఎదుర్కొంటున్న సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంకు మద్దతుగా నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి దళిత నాయకులు, సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిమూలం అమాయకుడని, కావాలని ఈ ట్రాప్‌లో దింపి ఆయనకు రాజకీయ సమాధి కట్టాలని s వాలని దుష్టశక్తులు పండిన ఉచ్చులో ఆదిమూలం తగులుకోవడం జరిగిందని, వరలక్ష్మి రిలీజ్‌చేసిన వీడి యో కాని హైదరాబాద్‌లో ఆమె ఇచ్చిన ప్రెస్ మీట్‌లో కాని అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు. వీటిని అన్నిటిని నీకు తెల్చే పనిలో ఇటు ప్రభుత్వం అటు పోలీసులు చూడాలని, ఆమెపై సుమోటో కేసు నమోదు చేసి చర్యలు కఠినంగా తీసుకోవాలని తెలిపారు.

## భాష్యం పాఠశాలలో ఘనంగా గణపతి ఉత్సవాలు



**తిరుపతి విద్య సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** స్థానిక వరదరాజు నగర్ శ్రీపురం కాలనీలో ఉన్న భాష్యం పాఠశాలలో జోనల్ ఇన్చార్జి లక్ష్మణ ఆధ్వర్యంలో శని వారం గణపతి పూజను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అనేక రకాలుగా వినాయక ప్రతిమలను తయారు చేసుకొని వచ్చారు.పాఠశాలను చక్కగా అలంకరించి వినాయక ప్రతిమలను పెట్టి శాస్త్రోక్తంగా పూజను నిర్వహించారు.ప్రిన్సిపాల్ బాలాజీ మాట్లాడుతూ ఇంట్లో పూజలు నిర్వహించేటప్పుడు కూడా అందరూ మట్టి ప్రతిమలనే వాడాలని,ఇలా కాకుండా రసాయనలతో చేయడం వలన వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని,అలాగే వినాయక చవితి విశిష్టతను గురించి తెలియ జేశారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే విద్యార్థులందరికీ వినాయక వ్రతకల్పం పుస్తకం ను అందజేశారు. ప్రిన్సిపాల్ బాలాజీ,లిటిల్ చాంప్స్ ఇంచార్జ్ సుధా కుమారి,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**తిరుపతి విద్య,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** స్థానిక ఎస్ టి వి నగర్ నందు ప్రకృతి ప్రేమికుడు,పర్యావరణ రక్షకుడు,రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ డా క్టర్ రమేష్ నాథ్ లింగుట్ల ఆధ్వర్యంలో 100 కుటుంబాలకు మట్టితో చేసినటువంటి 100 విగ్ర హాలను పంపిణీ చేశారు.డాక్టర్ రమేష్ నాథ్ లిం గుట్ల మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మట్టి తో చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను బాడకూడదని పొరపాటుగా రసాయనాలతో కూడిన విగ్రహాలను వాడటం వలన పర్యావరణ కాలుష్యం ఏర్పడి తద్వారా ప్రకృతి విపత్తులు వచ్చి భవిష్యత్ తరాలు నష్టపోతాయని కాబట్టి అందరూ మట్టి విగ్రహాలని వాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొర్రి మేకల దేవరాజులు,బాలాజీ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## డీఈవో ఇచ్చిన అబద్దపు స్టేట్మెంట్ ను వెనక్కి తీసుకోవాలి

**తిరుపతి విద్య,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** డిఈఓ తిరుపతి వారు ఇచ్చిన తప్పుడు స్టేట్మెంట్ పై హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గౌడ్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషనర్ తుంగ శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు.భారత దేశంలో కేంద్ర మానవ వనరుల క్రీడా మంత్రిత్వ శాఖ చే గుర్తింపు పొందిన రెండు స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలు ఉన్నాయని,భారత్ స్కౌట్స్,హిందుస్థాన్ స్కౌట్స అండ్ గైడ్స్.ఈ రెండు కూడా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తమ స్కౌట్స్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి.అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలంభారత్ స్కౌట్స్,హిందుస్థాన్ స్కౌట్స అండ్ గైడ్స్ నకిలీదని తప్పుడు ప్రచారం చేయడం నేరమన్నారు.దీని పై కేంద్ర మానవ వనరుల క్రీడా మంత్రిత్వ శాఖ సెక్రటరీ మీటా రాజీవ్ లోచన్ కి,కేంద్ర కేబినెట్ సెక్రటరీ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.దీని పై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి కంప్లైంట్ చేస్తున్నట్లు తెలిపారు.

## రెండు రోజులుగా సూది వేయటంలేదు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో నిరుపేదలకు వైద్యం అందని ద్రాక్షలా మారిందని ఆదివారం ఎంఎల్ఏ సతీమణి బొజ్జల రిషితారెడ్డికి కొందరు రోగులు ఫిర్యాదు చేసారు. ఓ వృద్ధ మహిళ ఒరెండు రోజు లు గా తమకు సూదులు sకూడా వేయటం లేదని ఫిర్యాదు చేసా రు.ఆదివారం ఆమె రోగులఅటెండర్లకు మధ్యాహ్నం దేవస్థానం నుంచి ఉచిత భోజనం అందించే కార్యక్రమాలను ప్రారం భిం చిన ఆమె ఆకస్మికంగా ఆసుపత్రిలో వైద్య సేవలేలా? అందు తున్నాయని తనిఖీ చేసారు.రిషితారెడ్డి ప్రతి బెడ్ వద్దకు వెళ్ళి విచారించారు.రోగుల ఫిర్యాదుతో ఆమె చలించారు.డాక్టర్లతో మాట్లాడుతూ నిరుపేద రోగుల కోసం ఏరియా ఆసుపత్రిని ఏర్పాటు చేసామని ఇక్కడ వచ్చే నిరుపేదలైన రోగులకు అత్యుత్తమ వైద్య సేవల్ని అందించాలన్నారు. ఇక ఆసుపత్రి ఆవరణలోని డయాల్సిస్ కేంద్రాన్ని పూర్తి స్థాయిలో పని చేయటానికి అవసరమైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. నేడు వాతావరణ మార్పులతో చోటు చేసుకున్న రోగాల దృష్ట్యా త్వరలో పిహెచ్‌సి కేంద్రాల్లో sకూడా డయాల్సిస్ సెంటర్లు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు రిషితారెడ్డి వివరించారు. ఓ వృద్దురాలు చేసిన ఫిర్యాదు మేరకు రెండు రోజులుగా రోగికి ఎందుకు ఇంజెక్షన్ ఇవ్వలేదని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మిని రిషితారెడ్డి నిలదీసారు. ప్రిస్ క్రిప్షన్ ప్రకారం ఎందుకు ఇవ్వటం లేదంటూ నిలదీశారు. దయాల్సిస్ కేసులు అధికంగా ఉన్న తొట్టంబేడు మండలంలో ఏర్పాటు చేస్తామని వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో టిడిపి పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ మిన్నల్ రవి,సుధాకర్,విజయసారధి, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

## ఊరందూరులో ఇంటింటికి మట్టి వినాయకులు, చీరలు

**శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలం లోని వాడ వాడల్లో వినాయకచవితి సందర్భంగా సంబరాలు చోటు చేసుకున్నాయి. రెండు రోజులుగా శాసనసభ్యుడు వెంకటసుదీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి తమ స్వగ్రామం అయిన ఊరందూరు దళిత వాడల్లో సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా గ్రామంలోనూ, దళిత,గిరిజన వాడల్లో రిషితారెడ్డి ఇంటింటికి వెళ్ళి శుభాకాంక్షలు తెలుపుతూ మట్టి వినాయకుని విగ్రహాన్ని చీరలు పంపిణి చేసారు. తరువాత గ్రామంలోని ఆలయంలో వినాయకునికి ప్రత్యేక పూజలు జరిపారు.గ్రామంలో నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు.గ్రామానికి చెందిన పూజారి జనార్ధన్ శర్మ రిషితారెడ్డిని ఆశీర్వదించారు.

## రేపు పోలీసు గ్రీవెన్స్‌డే

**చిత్తూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం పాత జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ మణికంఠ చందోలు పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రజలు ఎవ్వరు సమస్యలపై వినతులు తీసుకుని సోమవారం పోలీసు గ్రీవెన్స్‌డేకు హాజరు కావద్దని ఆయన కోరారు.

## రేపు గ్రీవెన్స్‌డే నిర్వహణ

**చిత్తూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార దినోత్సవ కార్యక్రమంను మంగళవారం నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ కమీషనర్ ఎ.ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార దినోత్సవం వాయిదా వేయడంతో మంగళవారం ఈ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## 5వ సారి నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా టిక్కి రాయల్

**చిత్తూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** చిత్తూరు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా టిక్కి రాయల్ వరుసగా ఐదవసారి నియమితులయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి జాతీయ స్థాయిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు శ్రమిస్తుంటే రాష్ట్ర స్థాయిలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల కష్టపడి పని చేస్తున్నారని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన టిక్కి రాయల్ పేర్కొన్నారు. తాను సైతం చిత్తూరు నగర పరిధిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ సీనియర్ నాయకులను కలుపుకుని ముందుకు వెళ్తానని ఆయన పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తి పట్టణంలో ఆకట్టుకున్న గణనాధులు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వినాయకచవితి సందర్భంగా యువత వివిధ రకాలుగా ఆలోచించి గణనాధుని విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈనేపధ్యంలో ప్రతి ఏటా వినూత్నంగా నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో పాతబస్టాండు సమీపంలో రామచంద్ర కూల్‌డ్రింక్స్ పక్కనే ఏర్పాటు చేసిన ధర్మపరిరక్షణ గణపతి గణేష్‌మహారాజ్ విగ్రహం, ఓటేరు కాల్వవీధిలో ఏర్పాటు చేసిన వరాహగణపతి విగ్రహం ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ఇక గాంధీవీధిలో ఏడు ద్వారాలు ఏర్పాటు చేసిన వినాయక గణపతిని ఏర్పాటు చేశారు. మద్యాహ్నం చిన్నారులు ఉట్టికొట్టే కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో పలువురు యువత పాల్గొన్నారు.

## సమాజ మార్గదర్శకులు గురువులు




**తిరుపతి విద్య సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** విద్యా జ్ఞానంతో పిల్లలను ఉత్తమ పౌరుతుగా తీర్చిదిద్దుతూ తద్వారా సమాజ శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తూ సమాజ మార్గదర్శకులుగా నిలిచిన గురువులను గౌరవించడం బాధ్యత అని పలువురు వ్యక్తులు తెలిపారు.అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 136వ జయంతిని పురస్కరించుకొని మహతి కళాక్షేత్రంలో ఆదివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్వీయూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు,శ్వేత మాజీ డైరెక్టర్ భూమన్,మహిళా వర్సిటీ ఉపకులపతి ఉమ హాజరై ప్రసంగించారు.విజ్ఞాన వెలుగుతో పిల్లలను సన్మార్గంలో నడుపుతూ వారి ఉజ్వల భవితకు బాటలు వేసి గురువుల సేవలు మరవలేనివని కొనియాడారు.సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే ఉత్తమ గురువులను గుర్తించి వారిని సత్కరిస్తున్న అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహకులు అభినందనీయులన్నారు.అలాగే పుష్ప గౌడ్.పి.శ్రీరామమూర్తి,సీ ఆర్ శ్రీరాములు,బి.వెంకటరాజుకు నంది అవార్డులు,యోగేష్బాబు,విజ్ఞత,బత్తల అర్చన్,షేక్ లాదర్బాషా,లక్ష్మీనారాయణ,అమృత్కుమార్,మధుసూధన్,టి.శ్రీదేవి,ప్రసాదాజులకు ఎక్సలెన్స్ అవార్డులతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ అధినేత సరోజమ్మ,నారాయణరెడ్డి,మధు లోకేష్ రాజు,రాజగోపాల్ ఉపాధ్యాయులు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## పెద్ద కాపు లేఔట్‌లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త విఘ్నాలకు అధిపతి అయిన విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి అన్నారు. తిరుపతి స్థానిక పెద్ద కాపు లేఔట్‌లో శనివారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అమరావతిలో ఏర్పడిన ఇబ్బందులన్నీ నేటితో తొలగిపోవాలని తిరుపతి నగర ప్రజలు వినాయకుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. మా కుటుంబం గత 33 సంవత్సరాలుగా వినాయకుని ఉత్సవాలలో పాల్గొంటున్నామని, విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడు పూజలో పాల్గొనడం మా కుటుంబానికి సంతోషం అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో దొడ్డారెడ్డి ప్రకాష్ రెడ్డి, మాజీ తాతయ్యగుంట ఛైర్మన్లు సుధాకర్ రెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, చింత భరణి యాదవ్, ఈతమాకుల హేమంత్ యాదవ్, జీకే రమణ జీకే సుధా, ఆవుల సుధా, కంకణాల రజనీకాంత్ నాయుడు, జిమ్ము మురళి, ఊచ్చూరివెంకటముని, అన్నం దేవా, మునిరత్నం, జీతేంద్ర, ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టత్తూరులో గణేష్ మహరాజ్‌ను దర్శించుకున్న రిషితారెడ్డి

**తొట్టంబేడు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** మండలంలోని చిట్టత్తూరు గ్రామంలో వినాయక చవితి సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మహరాజ్‌ను ఎంఎల్ఏ బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జలరిషితారెడ్డి దర్శించుకున్నారు. ఈసందర్భంగా గణనాధున్ని దర్శించుకున్న అనంతరం ఆమెకు స్వామివారి తీర్ధప్రసాదాలు అందించారు. అనంతరం రిషితారెడ్డి మాట్లాడుతూ పండుగలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలని ప్రతి ఒక్కరు వినాయకచవితి పండుగను సంతోషంగా జరుగపుకోవాలన్నారు. అంతేకాకుండా నిమజ్జనం సమయంలో ఎలాంటి వివాదాలు ఘర్షణలు లేకుండా భక్తిశ్రద్దలతో గ్రామోత్సవాన్ని నిర్వహించి నిమజ్జనం చేయాలన్నారు. తెలుగుదేశంపార్టీ యువత నాయకుడు బాలాజీరెడ్డి, పలువురు గ్రామస్తులు రిషితారెడ్డికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## పెట్రోల్‌బంకును ప్రారంభించిన ఎంఎల్ఏ

**తొట్టంబేడు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** మండలంలోని కొత్తకండ్రిగ-పిచ్చాటూరు మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోలుబంకును ఆదివారం ఎంఎల్ఏ బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి ప్రారంభించారు.పెట్రోలు బంకు నిర్వాహకులు సుధీర్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు.ఎంఎల్ఏ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈపెట్రోలు బంకు ఎంతో ఉపయోగపడుతుందని ఓవైపు అన్నదాతలకు, మరోవైపు రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పట్టణానికిరాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెట్రోలు బంకులు ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా.ఆనంద్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు కోలా.ఆనంద్ కుమార్, చిట్టత్తూరు తెదేపా నాయకులు బాలాజీరెడ్డి, పేటబాలాజీ, బాబు, ప్రతాప్‌రెడ్డి, జివిఅమ ర్నాధ్,మునిరాజయాదవ్, సిఐ తిమ్మయ్య, ఎస్ఐ కె.ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడు ఆత్మహత్య

**చిత్తూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి శంకర్‌పిళ్ళై(68) వృద్ధుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. టుటౌన్ పోలీసులకు స్థానికులు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహంను కిందికి దించి పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శంకర్‌పిళ్ళై గత కొన్ని రోజులుగా తమిళనాడు రాష్ట్రం కంచిలో వుంటున్నాడు. ఇతని మానసిక స్థితి బాగలేకపోవడంతో కొన్ని రోజుల పాటు బాగాయం ఆసుపత్రిలో ఇది వరకు చికిత్స పొందేవాడు. రెండు రోజుల క్రితం చిత్తూరు వచ్చిన ఆయన మానసిక స్థితి బాగలేకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడని స్థానికులు చెప్తున్నారు. ఈ మేరకు టుటౌన్ ఇన్స్‌పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాణిపాకంలో వైభవంగా చవితి వేడుకలు




కాణిపాకం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో శనివారం వినాయకచవితి వేడుకలు వైభవంగా జరిగాయి. విఘ్ననాథుని చెంత ఈవేడుకలను సంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామివారికి ఉభయదారులచే శుక్రవారం అర్ధరాత్రి 2 గంటలకు ప్రత్యేక అభిషేకం నిర్వహించి సర్వాంగ సుందర ంగా అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం వేకువజామున మూడు గంటల నుండి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఈఓ పట్టెం గురుప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు పర్యవేక్షించారు. వినాయకచవితి సందర్భంగా ఆలయాన్ని వివిధరకాల పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. అదేవిధంగా వివిధ ప్రాంతాలలో గణేష్‌దీక్ష చేపట్టిన భక్తులు వినాయకచవితి సందర్భంగా కాణిపాకంలో ఇరుముడులను సమర్పించగా సాయంత్రం స్వామివారికి శ్రీకాణిపాకం విఘ్నేశ్వరా యువజన సంఘంవారిచే పుష్పకావళ్ళను సమర్పించారు. ఈమేరకు యువజన సంఘం ఆధ్వర్యంలో భక్తులు కావళ్ళను ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు.అలాగే వారు అన్నదానం కార్యక్రమంను పెద్దఎత్తున నిర్వహించారు. ఇదిలా వుండగా స్థానిక ఆస్థాన మండపంలో వినాయకచవితి సందర్భంగా వినాయక వ్రతాన్ని సం ప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ వ్రతాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఎస్పీ మణికంఠ చందోలు, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు కలికిరి మురళీమోహన్, గురుజాల జగన్‌మోహన్‌లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా సిద్ధి బుద్ధి వినాయకస్వామివారి ఉత్సవమూర్తులను ఆస్థానమండపంలో వుంచి వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ వినాయక వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించి భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

### పట్టు వస్త్రసాల సమర్పణ

వినాయకచవితి సందర్భంగా జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు దివంగత మహదేవనాయుడు కుటుంబసభ్యులు స్వామివారికి పట్టువస్త్రాలను అందజేశారు. స్వామి, అమ్మవార్లకు ప్రతిఏటా మహదేవనాయుడు కుటుంబీకులు పట్టువస్త్రాలను అందజేయడం ఆనవాయితీగా వస్తోంది.

### ఘనంగా గ్రామోత్సవం

వినాయకచవితి పండుగ పర్వదినం సందర్భంగా స్వామివారికి శనివారం రాత్రి ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈమేరకు అలంకరించిన స్వామివారి అమ్మవార్ల ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. పలువురు దాతలు ఉచితంగా ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.ఉచిత ప్రసాదాల పంపిణీ కార్యక్రమంను ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్ ప్రారంభించారు.

### ఇరుముడి దీక్షా మండపం ప్రారంభం

కాణిపాకం దేవస్థానంలో గణేష్ దీక్ష చేపట్టే భక్తుల కోసం శనివారం గణేష్‌దీక్షా మండపాన్ని ప్రారంభించారు. ప్రతి ఏటా వినాయకచవితి సందర్భంగా భక్తులు గణేష్‌దీక్ష చేపట్టి ఆలయంలో స్వామివారికి ఇరుముడులు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు ప్రధాన ఆలయం సమీపంలో గణేష్‌దీక్షా మండపాన్ని ఈఓ గురుప్రసాద్ ప్రారంభించారు. ఇదిలా వుండగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి గణేష్‌దీక్ష చేపట్టిన భక్తులు సోమవారం కాణిపాకం చేరుకుని ఇరుముడులు సమర్పించారు. వీరికి ఆలయం వద్ద అధికారులు ప్రత్యేక దర్శనాలను ఏరా ్పటు చేశారు. ఈవేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి,



విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, ధనుంజయ, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి,మల్లికార్జున, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు రవి,విగ్నేష్,లతో పాటు ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

### గణనాథుని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

కాణిపాకం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: వినాయకచవితి పండుగ పర్వదినం సందర్భంగా శనివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఈమేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీ అశిష్ గుప్తా, ఏపీ లోకాయుక్త జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఎస్పీ మణికంఠ చందోలు, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు కలికిరి మురళీమోహన్, గురుజాల జగన్‌మోహన్ తదితరులు కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదపండితుల ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తరపున పట్టువస్త్రసాల బహూకరణ



కాణిపాకం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పట్టువస్త్రాలను సమర్పించారు. ప్రతిఏటా బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఎస్పీ మణికంఠ చందోలు, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు కలికిరి మురళీమోహన్, గురుజాల జగన్‌మోహన్‌లతో కలసి పట్టువస్త్రాలను దేవస్థానం అతిథి గృహం నుండి ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వీటిని అర్చకులు స్వామి అమ్మవార్లకు అలంకరి ంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్, ఎస్పీ,ఎమ్మెల్యేలు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న అయోధ్య వినాయకుడు



వెంకటగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

పట్టణం గ్రామాల్లో ఘనంగా వినాయక చవితి వేడుకలు జరిగాయి. ప్రతి ఇంటిలో వినాయక విగ్రహాలు పెట్టి పూజ నిర్వహించారు. బజారు వీధిలో అయోధ్య వినాయకుడిని ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటు చేశారు. కాశి విశ్వనాథ స్వామి ఆలయం వద్ద అందర్నీ ఆకట్టుకునే విధంగా ధన్వంతరి ఆయుర్వేద వినాయకుని ఏర్పాటు చేశారు. ఆనారోగ్యతో బాధపడుతున్న వారికి వినాయకులు వైద్యం అందించే విధంగా బొమ్మను తయారు చేసి పెట్టారు. ఆయుర్వేద మందులు కూడా తయారు చేసే విధంగా ఏర్పాటు చేశారు. పాత బస్టాండు, బజారు వీధి తదితర ప్రాంతాల్లో భారీ వినాయకులను ఏర్పాటు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆనందోత్సాహాల మధ్య వినాయక చవితి వేడుకలు జరిగాయి.

## ఘనంగా ముగిసిన వినాయక చవితి పండగ

### - పలు గ్రామాల్లో కొలువుతీరిన గణనాథులు



తడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

హిందువులు తొలి దైవంగా భావించే వినాయక చవితి ఉత్సవాలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. మరో రెండు రోజుల పాటు గణనాథుని విగ్రహాలను గ్రామాల్లో పూజిస్తారు. ఆదివారం సెలవురోజు కావడంతో కొన్నిచోట్ల గణేష్ నిమజ్జనోత్సవాలు నిర్వహించారు. పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నప్పటికీ గణనాథుని విగ్రహాల ఊరేగింపులో మాత్రం డిజె సౌండ్లు, బాణాసంచా మోతలతో భక్తులు సందడి చేశారు. తడ మండలం అక్కంపేటకు చెందిన చైతన్య వేదిక వారు వైస్ ఎంపీపీ కుప్పంపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంచిపెట్టారు. కైండ్‌నెస్ విశ్వశాంతి సేవాసంస్థ వంటివి ఇందుకు సహకరించాయి. వెంకటేష్‌తో పాటు గురుమూర్తి, కృష్ణయ్య, పోతయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## తూపిలిపాల్యెం సముద్ర తీరాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్, డిఎస్పి

వాకాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

వాకాడు మండలంలోని తూపిలిపాల్యెం సముద్ర తీరాన్ని సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, గూడూరు డిఎస్పి వి. వెంకటరమణ లు ఆదివారం ఆకస్మికంగా పర్యటించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సముద్రం చోట క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా, అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని అధికార యంత్రాంగానికి తెలియజేశారు. గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ తూపిలిపాలెం జరుపుకుంటున్న భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రెవెన్యూ అందరి అధికారులు కోఆర్డినేట్ చేసుకునిపోవాలన్నారు. అవసరమైతే బోట్లను అత్యవసర సమయంలో వాడుకోవాలన్నారు. మెడికల్ క్యాంపులు అందుబాటులో ఉండాలన్నారు. గూడూరు డిఎస్పి వెంకటరమణ మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు మార్గాన ఎప్పటికప్పుడు పోలీసులు గస్తీలో ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సి న బాధ్యత పోలీసుదేనని హెచ్చరించారు.

## గుండెపోటుతో రాయలసీమ ఏజెన్సీస్ అధినేత సుదర్శన్‌రాజు మృతి

పాలసముద్రం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:



రాయలసీమ ఏజెన్సీస్ అధినేత సుదర్శ న్‌రాజు శనివారం గుండెపోటుతో తిరుపతిలో మృతి చెందారు. ఆయన మృతదేహంను ఆదివారం తన స్వగ్రామం అయిన పాల సముద్రం మండలం ఎస్‌ఆర్‌ఆర్ కండ్రిగ గ్రామంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిసి అంత్యక్రియలు నిర్వహించారు. వ్యవ సాయ కుటుంబంలో జన్మించిన సుదర్శన్‌రాజు స్థానికంగా అత్తిమంజేరిపేటలో పాఠశాల విద్య అభ్యసించారు. ఎస్‌బిఐ ఆఫీసర్‌గా 1968 నుండి 2000 సంవత్సరం వరకు విధులు నిర్వహించిన సుదర్శన్‌రాజు ఆపై స్వచ్ఛంధ పదవి విరమణ చేశారు. ఈయన ఉద్యోగంలో వున్నప్పుడే 1986 సంవత్సరంలో తిరుపతిలో రాయలసీమ ఏజెన్సీస్‌ను ప్రారంభించారు. ఈయన కంపెనీ ఎల్జీ జపాన్ కంపెనీకి చెందిన ఎలక్ట్రానిక్ వస్తువులను రాయలసీమ మొత్తం సరఫరా చేసేవారు. అలాగే జపాన్ దేశానికి చెందిన సోని కంపెనీకి సంబంధించిన ఎలక్ట్రానిక్ వస్తువులను నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో సరఫరా చేసేవారని, ఈయనకు మొత్తం రాయలసీమలో ఏడు బ్రాంచ్‌లు వున్నాయి. సుదర్శన్ రాజుకు అకస్మికంగా గుండె పోటు వచ్చి కుప్పకూలడంతో ఆయన సతీమణి ధనలక్ష్మి, కుమార్తెలు, కుమారుడు కన్నీటి పర్యంతమయ్యారు. సుదర్శన్‌రాజు పార్థీవ దేహంకు రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టి బాబునాయుడు, నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. అలాగే సుదర్శన్‌రాజు పార్టీవ దేహంను పలువురు రాజకీయపార్టీల నేతలు,కార్యకర్తలు, మండలంలోని ప్రముఖులు నివాళులు అర్పించారు.

## వినాయకుడి ఆశీస్సులతో విఘ్నాలు తొలగాలి



తిరుమల,సెప్టెంబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:

భాద్రపదమాసంలో చవితిరోజు వినాయక చవితిపర్వదినం సందర్భంగా తిరుమల మొదటి,రెండవ ఘాట్ రోడ్లులోని వినాయక ఆలయాల్లో టిటిడి అధికారులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఘాట రోడ్లలో కొలువైన వినాయకుడి ఆశీస్సులతో విఘ్నాలు తొలగాలని ప్రార్థించారు. టిటిడి రవాణ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. కాగా కపిలతీర్థంలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో వినాయకుడికి వేడుకగా వీదోత్సవం జరిగింది.

## మాఢవీధుల్లో అసౌకర్యం లేకుండా భక్తులకు సౌకర్యాలు

### -బ్రహ్మోత్సవాల్లో భద్రతపై తనిఖీలు



తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:

తిరుమలలో రానున్న అక్టోబర్‌నెలలో తొమ్మిదిరోజులు జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని, భద్రతపరంగా చర్యలు తీసుకోవాలని తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ సూచించారు. ఆలయ మాఢ వీధులు, సుపథం మార్గం,గ్యాలరీల్లోకి భక్తులు ప్రవేశించే మార్గాలు, వాహనాల పార్కింగ్ సౌకర్యం వాటిపై అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్, విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం అధికారులతో కలసి విస్తృత తనిఖీలు చేశారు.

# తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

### నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య



తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

విజయవాడ వంద ముంపు ప్రాంతాల్లో తిరుపతి నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని కమిషనర్ మౌర్య పేర్కొన్నారు. విజయవాడను వరద ముంచెత్తిన విషయం విధితమే. ఈ నేపథ్యం లో అక్కడ సహాయక చర్యలు చేపట్టేందుకు బుధవారం రాత్రి కమిషనర్ ఆధ్వర్యంలో 80 మంది పారిశుద్ధ్య కార్మికులు, ఇంజ నీరింగ్, హెల్త్ అధికారులు విజయవాడకు వెళ్లారు. విజయవాడ 15 డివిజన్‌లోని రామలింగేశ్వర కట్ట, రంజిత్ భార్గవ్ రోడ్, గాంధీ కాలనీ, ఈనాడు కాలనీ, శివశంకర్ రోడ్ తదితర ప్రాంతాల్లో గురువారం తెల్లవారు జామునుండే సహాయక చర్యలు చేపట్టారు. కాలువల్లో పేరుకుపోయిన బురద, చెత్త తొలగింపు, ఎక్కడికక్కడ ఆగిపోయిన వర్షపు నీటిని తొలగిస్తున్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి ఫాగింగ్ చేయిస్తున్నారు. శని, ఆదివారాల్లో జోరువర్షం కురుస్తున్నా సిబ్బంది పనులు చేశారు. అన్ని పనులు పర్యవేక్షిస్తున్న కమిషనర్ మౌర్య ఇంటింటికి వెళ్లి బాధితులకు కావాల్సి న సౌకర్యాలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. ఇంటి వద్దకే వచ్చి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం పట్ల కమిషనర్‌కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. వరదలతో బురదలో జీవిస్తున్న తమకు విముక్తి కల్పిస్తున్నారని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై కమిషనర్ మౌర్య నేతృత్వంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ సహాయ చర్యల్లో మున్సిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకటరామిరెడ్డి, ఆరోగ్యాశాఖధికారి డాక్టర్ యువ అన్వేష్, డిఈలు సంజయ్ కుమార్, మహేః, రాజు, నరేంద్ర, రవీంద్ర రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలసముద్రంలో ఇసుక రాజకీయం

### - విఆర్‌ఓ సంతకం ఫోర్జరీ చేసి అక్రమ ఇసుక రవాణాదారులపై కేసు నమోదు

పాలసముద్రం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

పాలసముద్రం మండలంలో ఇసుక అక్రమ రవాణా రాజకీయంతో హోరెత్తుతుంది. తమిళనాడుకు రాష్ట్రానికి పాలసముద్రం సరిహద్దుగా వుండటంతో ఇక్కడి నుండి భారీగా తమిళనాడుకు అక్రమంగా ఇసుక తరలివెళ్తుంది. ఈ క్రమంలో పాలసముద్రం పోలీసులు గత వారం రోజులుగా ఇసుక అక్రమ రవాణా దారులను గుర్తించి వారిని కట్టడి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఐదు మందిని గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని వారు నిల్వ వుంచిన ఇసుకను సీజ్ చేసి పోలీసులు రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఈ ఇసుక అక్రమ రవాణాలో అధికార పార్టీకి చెందిన ఓ రాష్ట్ర నేత వున్నట్లు విస్తృతంగా ఓ వైపు ప్రచారం జరుగడంతో ఆ నేత తెరపైకి వచ్చి ఈ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఒకవేళ ఈ వ్యవహారంలో తనకు సంబంధం వుందని నిరూపిస్తే రాజకీయాల నుండి వైదొలిగి శిక్ష అనుభవించడానికి సిద్ధంగా వున్నట్లు ప్రకటించారు. ఈ పరిస్థితుల్లో పోలీసులు నమోదు చేసిన కేసుల చుట్టూ వ్యవహారం నడుస్తోంది. ఓ వైపు గ్రామ రెవెన్యూ అధికారి తాను పోలీసులకు తమిళనాడుకు ఇసుక అక్రమ రవాణా కావడానికి ఎలాంటి ఆధారాలు లేదని చెప్పినా వనదుర్గపురం పంచాయతీలో జరిగిన అక్రమ ఇసుక రవాణా కేసులో తన సంతకం ఫోర్జరీ జరిగిందని నోరు బాదుకుంటున్నాడు. ఇసుక రీచ్‌ల నుండి రోజుకు ఒక్క లోడ్ మాత్రమే ట్రాక్టర్లకు అనుమతి వుండటంతో కొంతమంది రీచ్‌ల నుండి ఇసుక తీసుకువచ్చి తమ పొలాల్లో డంప్ చేసుకుంటున్నారు. డంప్ చేసిన ఇసుకకు సంబంధించి రీచ్‌లు జారీ చేసిన బిల్లులు సైతం వున్నప్పటికీ ఇసుక నిల్వ వుండటంతో తమపై కేసులు నమోదు అవుతున్నాయని రైతులు వాపోతున్నారు. స్థానిక ప్రజలు ఇచ్చిన సమాచారంతోనే పాలసముద్రం మండల పరిధిలో అక్రమంగా నిల్వ వుంచిన ఇసుక డంప్‌లను గుర్తించి సీజ్ చేయడం జరిగిందని కార్వేటినగరం ఇన్స్‌పెక్టర్ హనుమంతప్ప పేర్కొన్నారు. తమకు వచ్చిన సమాచారం మేరకు అక్రమంగా నిల్వ వున్న ఇసుకను సీజ్ చేస్తున్నామని, ఈ విషయంలో రాజకీయ నాయకుల ప్రమేయం లేదని తెలిపారు. ఈ వ్యవహారంపై ఎస్‌ఐ భారతి మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఇసుక అక్రమ రవాణాపై వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. తాము తమిళనాడుకు అక్రమంగా ఇసుక తరలివెళ్ళకుండా పక్కాగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తహసిల్దారు అరుణకుమారి మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాపై రాజకీయ నాయకుల ప్రమేయం లేదని, తమకు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు అక్రమ ఇసుకను గుర్తించి తమకు అప్పగించడం జరిగిందని ఈ మేరకు వారికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. మండలంలో ఇసుక అక్రమ రవాణా రాజకీయం ఇకపై ఎలాంటి మలుపులు తీసుకుంటుందో చూడాల్సి వుంది.

## ద్రవిడ వర్సిటీ తాత్కాలిక ఉద్యోగి ఆత్మహత్యాయత్నం.. పరిస్థితి విషమం

### - అప్పుల బాధ తాళలేక .. వేతనాలు అందలేక !!



కుప్పం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ద్రవిడ వర్సిటీలో గార్డెనర్‌గా పనిచేస్తున్న ఓ తాత్కాలిక ఉద్యోగి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇతని పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది. ఓ వైపు వర్సిటీలో ఏడాది కాలంగా వేతనాలు రాకపోవడం మరో పక్క చేసిన అప్పుల బాధలు తాళలేక అతను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు కుటుంబీకులు పేర్కొన్నారు. ఈసంఘటనకు సంబంధించి కుటుంబీకుల కథనం మేరకు వివరాలిలా.. గుడుపల్లె మండలం కుప్పిగానిపల్లికి చెందిన ద్రవిడ వర్సిటీలో సుమారు ఇరవై ఏళ్లుగా తోటపని (గార్డెనర్)గా విధులు నిర్వహించేవాడు. ఇతను శనివారం రాత్రి తన ఇంటి సమీపంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం హుటాహుటిన కుప్పం ఆస్పత్రికి తరలించారు. కాగా రామకృష్ణ పరిస్థితి కొంత విషమంగానే ఉన్నట్లు సమాచారం. వర్సిటీలో ఏడాది కాలంగా వేతనాలు రాకపోవడంతో పాటు చేసిన అప్పులు చెల్లించలేక తన భర్త ఆత్మహత్యాయత్నంకు పాల్పడినట్లు భార్య లక్ష్మమ్మ పేర్కొంది.

### రెండు నెలలుగా విధులకు నామమాత్రపు హాజరు :

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రామకృష్ణ అప్పులు తీర్చే మార్గం లేక వర్సిటీలో విధులకు సైతం రెండు నెలలుగా అంతంతమాత్రంగానే హాజరైనట్లు సమాచారం. కాగా వర్సిటీలో ఉన్న ఓ సీనియర్ ప్రొఫెసర్ వద్ద రామకృష్ణ దాదాపు మూడు లక్షల రూపాయలు అప్పుగా వడ్డీతో సహా చెల్లిస్తానని తీసుకున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. అసలు, వడ్డీ కోసం రామకృష్ణపై ఒత్తిడి పెరగడంతో అతను విధులకు సైతం సక్రమంగా హాజరు కాలేదని విశ్వసనీయంగా తెలిసింది.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు, భద్రతపై ఎస్పి సమీక్ష



తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

మంగళం రోడ్డులోని వినాయక సాగర్ నిమజ్జనం ప్రాంతాన్ని ఎస్పి సుబ్బ రాయుడు ఆదివారం వినాయక సాగర్ కమిటీ సభ్యులు, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లపై పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి సుబ్బరా యులు మాట్లాడుతూ మూడవ రోజు అయినందున అధిక సంఖ్యలో భక్తులు వినాయక ప్రతిమలలో భారీగా వినాయక సాగర్‌కు వచ్చి నిమజ్జనం చేసే సూచనలు ఉన్నందున ఆ దిశగా పోలీస్ యంత్రాంగం గట్టి భద్రత ఏర్పాట్లతో పాటు బందోబస్తు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. వినాయక సాగర్ చుట్టూ అవసరమైన చోట బారికేడ్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు అన్ని చర్యలు చేడుతున్నామన్నారు. సరైన సదుపాయాలు ఉండే విధంగా ఏర్పాట్లు చేసి పార్కింగ్ ప్రదేశాలకు వెళ్లే మార్గాలను చూపే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందికర వాతావరణం కలగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్ అగ్ని మాపక శాఖ అధికారులతో సమన్వయం ఏర్పరుచుకుని నిమజ్జనం సజావుగా జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ వెంకటరావు డిఎస్పిలు వెంకటనారాయణ, తిరుపతి రామకృష్ణ ఆచారి, ట్రాఫిక్ అలిపిరి సిఐ రామ్ కిషోర్ , మున్సిపల్ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం వారు పాల్గొన్నారు.

## కొలువైన చూడచక్కని గణపయ్యలు



కుప్పం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

వినాయక చవితి పండగను పురస్కరించుకుని కుప్పం పట్టణంలో చూడ చక్కని బొజ్జ గణపయ్య విగ్రహాలను నిర్వాహకులు ప్రతిష్టించారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఆర్‌సిసి బృందంచే శ్రీ వెంకటేశ్వర స్వామి రూపంలో భారీ వినాయక ప్రతిమను ఏర్పాటుచేశారు. అలాగే ప్యాలస్ రోడ్‌లో మంజునాథ సేవా సంఘంచే శక్తి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అలాగే రామచంద్రారోడ్ యూత్‌చే భారీ స్థాయిలో గల శ్రీ శివ గణేష్ విగ్రహంను, కొత్తపేట యువతచే బుద్ధ గణపతి ప్రతిమలను ప్రతిష్టించారు.

## వాడ వాడల్లో ఆకట్టుకుంటున్న వినాయకులు




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

పుణ్యక్షేత్రంలో చవితి సంబరాలు ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా వినాయక చవితి సంబరాలను ఇక్కడ 5 నుంచి 11 రోజులు నిర్వహించటం ఆనవాయితిగా మారింది. 1994 నుంచి బేరివారి మండపం వద్ద లోక కళ్యాణార్థం చవితి సంబరాలను నిర్వహిస్తూ హోమాలు ఏర్పాటు చేస్తున్నారు. నాలుగుమాడావీధుల్లో పట్టణ నిర్మాణం ఎప్పుడు జరిగిందో అప్పుడే నాలుగు మాడావీధుల్లో నవసంధి వినాయకులను ఏర్పాటు చేసారు.వినాయక చవితి సందర్భంగా దేవస్థానం సారెను శనివారం శాసనసభ్యుడు బొజ్జల సుదీర్‌రెడ్డి,పార్టీ కార్యకర్తలు,అధికారులు కలసి సారథ్యంలో సారె అందించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రధాన ప్రాంతాల్లో వినాయక ఆలయాల్లో ఏర్పాటు చేసిన సామాజిక కార్యక్రమాల్లో శాసనసభ్యుడు హాజరై ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ అన్నదానాలు జరిపారు. వినాయకులను దర్శించుకున్నారు. పూజలు నిర్వహించారు.పలు ప్రాంతాల్లో యువకులు సంప్రదాయాలకు అనుగుణంగా ఉట్టి కొట్టే కార్యక్రమాల్ని కన్నుల పండువగా నిర్వహించారు.

### పోటీలు పడి వినాయక విగ్రహాల ఏర్పాటు:

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులు స్థావరాల్లో పోటీలు పడి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసారు. పట్టణ నలుమూలల్లో సుమారు 500కు పైగా చోట్ల విగ్రహాలను ఏర్పాటు చేసారు.ఇక అలంకారాలు కార్యక్రమాల నిర్వహణలోనూ పోటీలు పడుతున్నారు. కొందరు సోమవారమే నిమజ్జనం జరిపారు. ముఖ్యంగా పట్టణంలోని బేరివారి మండపం వద్ద, పెండ్లిమండపం నిర్వాహకులు పోటీలు పడి కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు.ఇక ముత్యాలమ్మగుడి ఆలయం ఎదురుగా సంతమైదానం, ప్రసన్న వరదరాజస్వామి రోడ్డు,గాంధీవీధి, బాబూ అగ్రహారం కోనేరు సమీపంలో,ఓటేరు కాలువ, హరహరబావి వద్ద, కొత్త పేట,పానగల్ పరిసరాల్లో భారీ విగ్రహాలను ఏర్పాటు చేసారు. సాయంత్రం అయితే ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు యువకులు రికార్డింగ్ డాన్సులు నిర్వహించుకుంటున్నారు. ఇక ప్రతి రోజూ ఇక్కడ పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలను వితరణ చేస్తున్నారు.